## రిపోర్టర్లు కావలెను

పత్రిక ప్రారంభించిన అతి స్వల్ప కాలంలోనే అత్యధిక మంది పాఠకుల మన్ననలు పొందుతూ ముందుకు దూసుకెళ్తున్న క్విక్ టుడే దినపత్రికలో పనిచేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి రిపోర్టర్లు కావలెను

అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం

EDITOR: G.BUCHI REDDY
8125972476



quicktodaynews.com RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే

QUICK TODAY తెలుగు దినపత్రిక





క్విక్ టుడే దినపత్రికలో ప్రకటనల కోసం సంప్రదించండి..
8125972476



మల్కాజిగిరి | సంపుటి : 3 | సంచిక : 199 | సోమవారం | 20-04- 2026 | వెల: 3 రూ./- | పేజీలు : 8

MALKAJGIRI | Volume: 3 | Issue: 199 | Monday | 20-04- 2026 | Price: ₹3/- | Pages: 8




# నేడు పోటాపోటీగా బహిరంగ సభలు

తెలంగాణ రాజకీయాల్లో కీలక సన్నివేశం ఆవిష్కృతం కాబోతోంది. సోమవారం నాడు రెండు వేర్వేరు ప్రాంతాల్లో ఇద్దరు అగ్రనేతలు బహిరంగ సభలు నిర్వహించనున్నారు. జగిత్యాలలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ భారీ బహిరంగ సభ నిర్వహించనుండగా.. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారంలో సీఎం రేవంత్ రెడ్డి రైతు భరోసా నిధుల పంపిణీ సభలో పాల్గొనున్నారు. కేసీఆర్ నిర్వహించే జగిత్యాల సభ రోజే రైతు భరోసా రెండో విడత నిధుల విడుదల కార్యక్రమాన్ని రేవంత్ నిర్వహించనున్నారు. ఒకే రోజు బీఆర్ఎస్, కాంగ్రెస్ అగ్రనేతల సభలు ఉండడంతో తెలంగాణ రాజకీయాలు వేడెక్కాయి. పూర్తి కథనం కోసం వీడియోపై క్లిక్ చేయండి..

## నేడు మలివిడుత చర్చలు

**ఇస్లామాబాద్ వేదికగా మరోమారు అమెరికా-ఇరాన్ మధ్య చర్చలు**

**ఒప్పందానికి అంగీకరించకుంటే విధ్వంసమే**

**ఇరాన్‌లోని ప్రతి విద్యుత్ కేంద్రం, వంతెనను కూల్చేస్తామన్న ట్రంప్**

**ఇరుదేశాల చర్చలపై సర్వత్రా ఉత్కంఠ**



వాషింగ్టన్, ఏప్రిల్19: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఇరాన్‌కు మరోసారి తీవ్రమైన హెచ్చరికలు జారీ చేశారు. ఒప్పందానికి అంగీకరించకపోతే ఇరాన్‌లోని ప్రతి విద్యుత్ కేంద్రాన్ని, ప్రతి వంతెనను నాశనం చేస్తామని స్పష్టం చేశారు. అయితే, ఇదే సమయంలో ఇరు దేశాల మధ్య చర్చల కోసం రేపు (ఏప్రిల్ 20న) అమెరికా ప్రతినిధి బృందం

మిగతా 2లో



## జగిత్యాలలో బీఆర్ఎస్ 'ప్రజా ఆశీర్వాద సభ'

**మోతెలో నిర్వహించనున్న బహిరంగ సభకు కేసీఆర్ రాక**

**బీఆర్ఎస్ పార్టీలో చేరనున్న జీవన్ రెడ్డి**

**ఏడాది తర్వాత ప్రజల నడుమ కేసీఆర్**

**తెలంగాణ రాజకీయాల్లో అత్యంత ఆసక్తి**

హైదరాబాద్, ఏప్రిల్19 (క్విక్ టుడే న్యూస్): జగిత్యాల వేదికగా బీఆర్ఎస్ పార్టీ మోతె రోడ్డు పక్కన గల భారీ బహిరంగ సభకు సిద్ధమైంది. నేడు 'ప్రజా ఆశీర్వాద సభ' పేరుతో నిర్వహించనున్న ఈ కార్యక్రమంలో సుమారు ఏడాది కాలం తర్వాత పార్టీ అధినేత కేసీఆర్ పాల్గొని

మిగతా 2లో

## మేడిగడ్డలో సీఎం పర్యటన

**కాళేశ్వర ఆలయ అభివృద్ధి పనులకు భూమిపూజ**

**కాటారంలో భారీ బహిరంగ సభ**

**రైతు భరోసా రెండో విడుత నిధులు విడుదల**

హైదరాబాద్, ఏప్రిల్19 (క్విక్ టుడే న్యూస్): ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో పర్యటించనున్నారు. సాగునీటి ప్రాజెక్టుల పరిశీలన, ఆలయ అభివృద్ధి,

మిగతా 2లో





## పంజాబ్ కింగ్స్ జోరు

**లక్నో సూపర్ జెయింట్స్ పై 51 పరుగులతో ఘనవిజయం**

చండీగఢ్, ఏప్రిల్19: ఐపీఎల్ 2026లో అన్ బీటెన్ గా ఉన్న ఏకైక టీమ్ పంజాబ్ కింగ్స్ జోరు కొనసాగుతోంది. వరుసగా మూడో విజయంతో హ్యాట్రిక్ సాధించి, పాయింట్ల పట్టికలో తన ప్లేస్ ను మరింత పటిష్ఠం చేసుకుంది. అలాగే ఈ టోర్నీలో ఐదో విజయాన్ని సాధించి, ప్లే ఆఫ్స్ వైపు వడివడిగా అడుగులు వేస్తోంది. ఇక ఆదివారం సొంతగడ్డ చండీగఢ్ మైదానంలో జరిగిన మ్యాచ్ లో లక్నో సూపర్ జెయింట్స్ పై 51 పరుగులతో

మిగతా 2లో



## 'చెన్నై సూపర్ 6'

**చెన్నై జిల్లాకు ప్రత్యేక మేనిఫెస్టో**

చెన్నై, ఏప్రిల్19: తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్, చెన్నై జిల్లాను లక్ష్యంగా చేసుకుని 'చెన్నై సూపర్ 6' పేరుతో ఒక ప్రత్యేక ఎన్నికల మేనిఫెస్టోను ఆదివారం విడుదల చేశారు. నగర మౌలిక సదుపాయాలు,

మిగతా 2లో

## తమిళనాడులో భారీ పేలుడు

**బాణసంచా ఫ్యాక్టరీలో విస్ఫోటనం**

**18 మంది కార్మికులు మృతి**

**మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం**



చెన్నై, ఏప్రిల్19: తమిళనాడులో ఘోర అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. విరుధునగర్ జిల్లా, కట్టనార్‌పట్టిలోని ఓ బాణసంచా ఫ్యాక్టరీలో ఆదివారం భారీ విస్ఫోటనం సంభవించింది. ఈ దుర్ఘటనలో ఇప్పటివరకు 18 మంది కార్మికులు మరణించినట్లు తెలుస్తోంది. ప్రమాద తీవ్రతకు మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఫ్యాక్టరీలో ఒక్కసారిగా పేలుడు సంభవించడంతో కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు. అయితే, విస్ఫోటనానికి దారితీసిన కచ్చితమైన కారణాలు ఇంకా తెలియరాలేదు. ఈ దుర్ఘటనపై తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. "కట్టనార్‌పట్టి బాణసంచా ఫ్యాక్టరీలో జరిగిన విస్ఫోటనంలో పలువురు మరణించారన్న వార్త తీవ్ర వేదనకు గురిచేసింది" అని ఆయన తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు. వెంటనే ఘటనా స్థలానికి వెళ్లి సహాయక చర్యలను పర్యవేక్షించాలని మంత్రులు కేకేఎస్ఎస్ఆర్ రామచంద్రన్, తంగం తెన్నరసులను సీఎం స్టాలిన్ ఆదేశించారు. బాధితుల కుటుంబాలకు అండగా నిలవాలని సూచించారు. జిల్లా కలెక్టర్‌తో కూడా మాట్లాడి, అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు.

RNI NO : TELTEL/2023/86487
క్విక్ టుడే QUICK TODAY
సోమవారం 20 ఏప్రిల్ 2026 quicktodaynews.com


తరువాయి పేజీ..

# నేడు పోటాపోటీగా బహిరంగ సభలు

## జగిత్యాలలో బీఆర్ఎస్ 'ప్రజా ఆశీర్వాద సభ'

ప్రసంగించనున్నారు. ఈ సభ ద్వారా పార్టీకి పూర్వ వైభవం తీసుకురావాలని, కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావడమే లక్ష్యంగా కదం తొక్కాలని శ్రేణులు భావిస్తున్నాయి. ఈ సభలోనే సీనియర్ నాయకులు జీవన్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీలో చేరనున్నారు. అదే విధంగా జీవన్ రెడ్డి పార్టీలో చేరికతో ఉత్తర తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీకి మరింత బలం చేకూరిందని నేతలు అభిప్రాయపడ్డారు. దాదాపు ఏడాది తర్వాత ఆయన ఒక ప్రజా సభలో మాట్లాడనుండటం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. జగిత్యాల నుంచే మళ్లీ పార్టీ పూర్వ వైభవం సాధించడానికి అలాగే కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావడానికి ప్రజల ఆశీర్వాదమే కీలకమని బీఆర్ఎస్ నేతలు భావిస్తున్నారు. సభ విజయవంతం కోసం స్థానిక నాయకులు విస్తృత ఏర్పాట్లు చేపట్టారు. పెద్ద ఎత్తున కార్యకర్తలు అభిమానులు హాజరుకానున్న ఈ సభ రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారనుంది. ఈ సభ బీఆర్ఎస్ పునరుజ్జీవనానికి కీలక మలుపుగా భావిస్తున్నారు. లక్షలాది మంది హాజరయ్యే అవకాశం ఉందని దాదాపు మూడు లక్షల నీటి బాటిల్స్, రెండు లక్షల మజ్జిగ ప్యాకెట్లు సిద్ధం చేస్తున్నామని చెప్పారు. కేసీఆర్ సాయంత్రం 5:30 గంటలకు సభకు హాజరవుతారని, ఎండ తగ్గిన తర్వాతే సభ ప్రారంభ మవుతుందని ఆయన తెలిపారు. జగిత్యాల సభలో కేసీఆర్ ప్రసంగం కోసం





రైతులు, మహిళలు, యువత, విద్యార్థులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. ఈ సభ ద్వారా పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నింపాలని నేతలు ఆశిస్తున్నారు. 2023 ఎన్నికల అనంతరం తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరినప్పటి నుంచి, కేసీఆర్ రాజకీయంగా మౌనం వహించడం చర్చనీయాంశంగా మారింది. మాజీ ముఖ్యమంత్రి హోదాలో ఉన్నప్పటికీ, ఆయన పూర్తిస్థాయిలో ప్రజల మధ్యకు రాకపోవడం, అసెంబ్లీ సమావేశాలకు సైతం హాజరుకాకపోవడంతో పార్టీ శ్రేణుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. అప్పుడప్పుడు కొన్ని సందర్భాల్లో కనిపిస్తున్నా, గతంలో లాగా యాక్టివ్‌గా లేకపోవడంతో బీఆర్ఎస్ కార్యకర్తలు తమ నాయకుడి రాక కోసం వేచి చూస్తున్నారు. పార్టీకి పూర్వవైభవం రావాలంటే కేసీఆర్ మళ్లీ ప్రజల్లోకి రావాలని క్షేత్రస్థాయి నేతలు ఆకాంక్షిస్తున్నారు. ఆయన ఎప్పుడు గర్జిస్తారు అనే ఉత్కంఠ తెలంగాణ రాజకీయాల్లో నెలకొంది. ఇటు కేసీఆర్ పంచ్‌ల కోసం ప్రజలు వేచి చూస్తున్నారు. ముఖ్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం, రేవంత్ రెడ్డి లక్ష్యంగా ఈ సభలో ఆయన ఎలాంటి విమర్శలు చేస్తారనేది ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో అత్యంత ఆసక్తికరంగా మారింది.



## మేడిగడ్డలో సీఎం పర్యటన

రైతు సంక్షేమమే లక్ష్యంగా ఈ పర్యటన సాగనుంది. మధ్యాహ్నం శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవాలయంలో దర్శనం చేసుకోనున్న సీఎం, అనంతరం ఆలయ అభివృద్ధి పనులకు భూమి పూజ నిర్వహిస్తారు. ఆలయ పరిస రాలను మరింత అభివృద్ధి చేసి భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా తెలియజేయనున్నారు. తర్వాత వివాదాస్పదమైన మేడిగడ్డ బ్యారేజీని ముఖ్యమంత్రి సందర్శించ నున్నారు. డ్యామ్ సైట్‌ను స్వయంగా తనిఖీ చేసి, సాగునీటి శాఖ అధికారులతో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహిస్తారు. అనంతరం అక్కడే మీడియాతో మాట్లాడతారు. కాటారం మండలం నస్తురాపల్లిలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో ముఖ్యమంత్రి పాల్గొంటారు. ఈ వేదిక నుంచే రైతు భరోసా పథకం రెండో విడత నిధులను రైతులకు విడుదల చేయనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 73 లక్షల మంది రైతులు ఉండగా, ఈ విడతలో 45,11,947 మంది రైతులకు లబ్ధి చేకూరనుంది. ఎకరాకు రూ.6,000 చొప్పున నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయ బడుతుంది. మొదటి విడతలో ఇప్పటికే రూ.3,450 కోట్లు పంపిణీ చేయగా, రెండో విడత కోసం ప్రభుత్వం రూ.5,700 కోట్లు కేటాయించింది. త్వరలోనే మూడో విడత నిధులను కూడా విడుదల చేసేందుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఈ నిర్ణయం సాగు పనులకు సిద్ధమవుతున్న రైతులకు ఎంతో ఊరటనివ్వనుంది. రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టుల ప్రస్తుత స్థితిగతులను అంచనా వేయడంతో పాటు, రైతులకు ఆర్థిక భరోసా కల్పించడమే ఈ పర్యటన ముఖ్య ఉద్దేశం. ముఖ్యమంత్రి రాకను పురస్కరించుకుని జిల్లా యంత్రాంగం ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది.

## నేడు మలివిడుత చర్చలు

పాకిస్థాన్ రాజధాని ఇస్లామాబాద్‌కు వెళ్లనుందని వెల్లడించారు. ఈ మేరకు ట్రూత్ సోషల్ వేదికగా ట్రంప్ ఒక పోస్ట్ చేశారు. "మేం చాలా న్యాయమైన ఒప్పందాన్ని ప్రతిపాదిస్తున్నాం. దానికి వారు అంగీకరిస్తారని ఆశిస్తున్నాం. ఒకవేళ ఒప్పుకోకపోతే, ఇరాన్‌లోని ప్రతి విద్యుత్ కేంద్రాన్ని, ప్రతి వంతెనను అమెరికా కూల్చేస్తుంది. ఇకపై మంచిగా వ్యవహరించేది లేదు" అని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు. ఇరాన్ హంతక యంత్రాంగాన్ని అంతం చేసే సమయం వచ్చిందని, గత 47 ఏళ్లుగా ఇతర అధ్యక్షులు చేయలేని పనిని తాను చేస్తానని అన్నారు. గతంలో ఏప్రిల్ 11న ఇస్లామాబాద్‌లో పాకిస్థాన్ మధ్యవర్తిత్వంతో జరిగిన చర్చలు విఫలమయ్యాయి. ఇరాన్ అణు కార్యక్రమాన్ని నిలిపివేయాలని అమెరికా డిమాండ్ చేయగా, తమపై విధించిన ఆంక్షలు ఎత్తివేసి, స్తంభింపజేసిన ఆస్తులను విడుదల చేయాలని ఇరాన్ కోరింది. ఆ చర్చలు విఫలమవ్వడంతో హర్మూజ్ జలసంధిలో అమెరికా నావికాదళ దిగ్బంధనం విధించగా, దానికి ప్రతిగా ఇరాన్ ఆ జలసంధిని మూసివేసింది. కాగా, హర్మూజ్ జలసంధిలో ఇరాన్ కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించిందని ట్రంప్ ఆదివారం ఆరోపించారు. ఫ్రాన్స్, బ్రిటన్‌కు చెందిన నౌకలపై ఇరాన్ కాల్పులు జరిపిందని తెలిపారు. జలసంధిని మూసివేయడం వల్ల ఇరాన్‌కే రోజుకు 500 మిలియన్ డాలర్ల నష్టం వాటిల్లుతుందని అన్నారు. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తారాస్థాయికి చేరిన నేపథ్యంలో సోమవారం జరగనున్న చర్చలపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.





## 'చెన్నై సూపర్ 6'

రవాణా, పట్టణ సౌకర్యాలు, భవిష్యత్ ఆర్థిక వృద్ధి వంటి ఆరు కీలక రంగాల్లో మొత్తం 20 హామీలను ఇందులో పొందుపరిచారు. పట్టణ రవాణా వ్యవస్థను మెరుగుపరచడంలో భాగంగా, చివరి మైలు కనెక్టివిటీ కోసం 1,000 కొత్త మినీ బస్సులను ప్రవేశపెట్టనున్నట్లు డీఎంకే హామీ ఇచ్చింది. ఈ బస్సులు వీధులను బస్టాప్‌లు, మెట్రో స్టేషన్లు, రైల్వే హబ్‌లతో కలుపుతాయి. దీనికి తోడు, ట్రాఫిక్ రద్దీని తగ్గించి, ప్రయాణ సమయాన్ని 25 శాతం వరకు తగ్గించేందుకు ఏఐ (ఏఐ) ఆధారిత ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ వ్యవస్థను తీసుకొస్తామని మేనిఫెస్టోలో పేర్కొన్నారు. కీలకమైన మౌలిక వసతుల ప్రాజెక్టుల పూర్తికి స్పష్టమైన గడువులను నిర్దేశించారు. ఎన్నూర్ నుంచి పూంజేరి వరకు చెన్నై పెరిఫెరల్ రోడ్ ప్రాజెక్టుతో సహా పదికి పైగా ప్రధాన పథకాలను 2027 నాటికి పూర్తి చేస్తామని తెలిపారు. మెట్రో రైలు విస్తరణ, స్టార్మ్ వాటర్ డ్రెయిన్ పనులను 2028 నాటికి, భూగర్భ డ్రైనేజీ ప్రాజెక్టులను 2027 నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. 2029 నాటికి ప్రపంచ స్థాయి రహదారి మౌలిక వసతులను కల్పిస్తామని హామీ ఇచ్చారు. భవిష్యత్ ఆర్థిక వ్యవస్థను దృష్టిలో ఉంచుకుని, రూ.10,000 కోట్ల పెట్టుబడితో 'గ్లోబల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్' ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. ఏఐ, యానిమేషన్, విజువల్ ఎఫెక్ట్స్, గేమింగ్ వంటి రంగాలపై దృష్టి సారించే ఈ కేంద్రం ద్వారా 20,000 అధిక వేతన ఉద్యోగాలను సృష్టిస్తామని హామీ ఇచ్చారు. మరోవైపు, వీధికుక్కల సమస్యకు శాస్త్రీయ పరిష్కారంగా, యానిమల్ బెర్త్ కంట్రోల్ కార్యక్రమాన్ని బలోపేతం చేస్తామని, వెటర్నరీ వైద్యులు, డాగ్ క్యాచర్ల సంఖ్యను మూడు రెట్లు పెంచుతామని తెలిపారు. వీటితో పాటు, మెట్రో వాటర్ కనెక్షన్లు లేని ప్రాంతాల్లో ఆర్వో ప్లాంట్లు, అన్ని నివాస ప్రాంతాల్లో హై-ఇంటెన్సిటీ వీధి దీపాలు వంటి హామీలను కూడా ఈ మేనిఫెస్టోలో పొందుపరిచారు.

## పంజాబ్ కింగ్స్ జోరు

ఘనవిజయం సాధించింది. అంతకుముందు టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన పంజాబ్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లకు 254 పరుగులు చేసింది. ఈ సీజన్లో ఇదే అత్యధిక స్కోరు కావడం విశేషం. పంజాబ్ బ్యాటర్లు 21 సిక్సర్లతో సత్తా చాటారు. ఓపెనర్ ప్రియాంశ్ ఆర్య తూఫాన్ ఇన్నింగ్స్ (37 బంతుల్లో 93, 4 ఫోర్లు, 9 సిక్సర్లు) తో సిక్సర్లు సునామీ సృష్టించాడు. బౌలర్లలో సిద్ధార్థ్, మహ్మద్ షమీకి రెండు వికెట్లు దక్కాయి. అనంతరం ఛేదనలో ఓవర్లన్నీ ఆడిన లక్నో.. 5 వికెట్లకు 200 పరుగులకు పరిమితమైంది. రిషభ్ పంత్ కెప్టెన్ ఇన్నింగ్స్ (23 బంతుల్లో 43, 1 ఫోర్, 4 సిక్సర్లు) తో టాప్ స్కోరర్ గా నిలిచాడు. మార్కో యాన్సెన్ కు రెండు వికెట్లు దక్కాయి. ఓవరాల్ గా ఈ విజయంతో పంజాబ్ 11 పాయంట్లతో పాయింట్ల పట్టికలో అగ్రస్థానాన్ని మరింత పటిష్ట పరుచుకుంది. సోమవారం అహ్మదాబాద్ లో జరిగే మ్యాచ్ లో ముంబై ఇండియన్స్ తో గుజరాత్ టైటాన్స్ తలపడనుంది.

